# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 31 జనవరి , 2026 | పేజీలు : 07


## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఢిల్లీ వరల్డ్ స్కూల్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో శ్రీనివాస్‌నగర్‌లోని డిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ఛైర్మన్ ఎన్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు యశస్విని, వాసంతి, మనశ్విని, సాత్వికలను అభినందించి మాట్లాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వచ్చే నెల 3,4 తేదీల్లో జరిగే డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాద్, ఏజీఎం రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ కనకరాజు, పీఈటీ దత్తాత్రేయ తదితరులు ఉన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థుల భారీ ర్యాలీ నామినేషన్‌లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన 12 వార్డుల అభ్యర్థులు దుర్గా మాత గుడి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో ప్రజలతో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. భారీ జన సంద్రోహంతో సాగిన ర్యాలీలో బీర్ల అయిలయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పట్టణంలో నడిచారు. ర్యాలీ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని అన్నారు. ఆలేరు పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కర దిశగా పని చేస్తామన్నారు. పట్టణంలో ప్రజాప్రభుత్వం వచ్చాక రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేస్తామన్నారు. వృద్ధులకు వికలాంగులకు మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో పెన్షన్స్ ఇచ్చేలాగా కృషి చేస్తామన్నారు.బహదూర్ పేటను మళ్ళీ గ్రామ పంచాయితీ చేస్తామన్నారు. పట్టణంలో స్మశానవాటిక నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ నామినేషన్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా అభివృద్ధి సాధికారిక సంస్థ చైర్మన్ బండ్రు శోభా రాణి, కౌన్సిలర్ అభ్యర్థులు చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, మరియమ్మ మార్క్, సందిల సురేష్ గౌడ్, శమంతా రెడ్డి, మురళి, ఆంజనేయులు, బీజని బాలమణి భాస్కర్, అనితా, సరితా, సంపత్, సిద్దులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏజాజ్, వెంకటేశ్వర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసుపై సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవాలను నమ్మొద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : ఆత్మకూర్(ఎస్) పోలీసు స్టేషన్‌లో నమోదైన హత్యాప్రయత్నం కేసుపై ఏ1 నిందితుడు రౌడీషీటర్ తప్పుడు ప్రచారం చేస్తూ సోషల్‌మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 18న హత్యాప్రయత్నంకు సంబంధించి బాధితుడు జటంగి రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసును పారదర్శకంగా ధర్యాప్తు జరిపి పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన ఏ1 జటంగి సురేష్, ఏ2 బండపల్లి విఘ్నేష్, ఏ3 మహేందర్ అనే ముగ్గురిని నింధితులుగా గుర్తించినట్లు వివరించారు. ఇందులో ఏ2 విఘ్నేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరు నింధితులు పరారీలో ఉన్నారన్నారు. పరారీలో ఉన్న ప్రధాన నింధితుడు ఏ1 జటంగి సురేష్ పై గతంలో రౌడీషీట్ కూడా నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. జటంగి సురేష్ తనపై తప్పుడు కేసు బనాయించారని బెయిల్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించగా అతని పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందన్నారు. కేసు దర్యాప్తులో ఉండగా సురేష్ సోషల్ మీడియా వేదికగా కేసుపై, ఆత్మకూర్(ఎస్) ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బందిపై అసత్యప్రచారాలను చేస్తూ పోస్టులు పెడుతూ కేసును తప్పుదోవ పట్టించేలా చేస్తున్నాడని వివరించారు. పోలీసు ప్రతిష్టను కించపరిచేలా పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తెలుగు భాషను బతికించుకోవాలి

### మాట్లాడే భాష పుస్తక భాషగా మారాలి: ప్రొఫసర్ కాశీం

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** మాట్లాడే భాష పుస్తక భాషగా మారాలని,మాట్లాడడం,రాయడం వంటి నైపుణ్యాలుంటేనే యువతకు ఉపాది అవకాశాలున్నాయని దానికోసం విద్యార్థులు సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని,భాష భావజాలానికి ఒక వాహిక అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ సి.కాశీం అన్నారు.తెలుగు భాషను బతికించుకోవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం,నెల్లూరు ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు భాషా వికాసంలో వివిధ వైఖరులు అనే అంశం పై జరిగిన జాతీయ సదస్సులో సాహితీ వేత్తలు ఆకాంక్షించారు.ఈ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు భాష రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యానికి గురవుతుందని,ప్రైవేటు విద్యావ్యవస్థ వల్ల తెలుగు మీడియం లేకుండా పోయిందని అన్నారు.మాతృభాషలో చదవడం ద్వారా నైతిక విలువలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయని,ఇకనైనా ప్రభుత్వాలు తెలుగు భాష రక్షణకు పూనుకోవాలన్నారు.ఈ సదస్సులో డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి,ఆచార్య రెడ్డి శ్యామల, ఆచార్యులు డాక్టర్ పి. విజయ కుమార్,ఆచార్య కె.లావణ్య డాక్టర్ ఎస్.రఘు, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,డాక్టర్ దీపిక,డాక్టర్ మామిడాల రమేష్ బాబు, డాక్టర్ బకరం నర్సింహా,డాక్టర్ ఎం.ఆనంద్, డాక్టర్ నర్రా లవేందర్ రెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య డాక్టర్ పగడాల నాగేందర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ ఉన్నారు.



## మెగా వైద్య శిబిరం.. మెప్పించని సేవలు!



**ప్రజా పక్షం /నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని ఓ పాఠశాలలో శుక్రవారం ఒక ప్రముఖ స్వచ్ఛంద సం స్థ ఆధ్వర్యంలో, ప్రముఖ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శిబిరానికి ముందు రోజుల నుంచే సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు, ఆటోల ద్వారా మైకుల ప్రచారం, ఫ్లెక్సీల ఏర్పాటు వంటి ఆర్భాట కార్యక్రమాలు చేపట్టారు. ప్రారంభోత్సవానికి పలువురు అతిథులు, స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడంతో ప్రజల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఉచిత మెగా వైద్య శిబిరంe పేరుతో పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వందలాది మంది రోగులు ఆశతో తరలివచ్చారు. అయితే శిబిరానికి వచ్చిన వారికి కేవలం ప్రాథమిక వైద్య పరీక్షలు మాత్రమే నిర్వహించి, సాధారణ మందులు ఇచ్చి పంపించడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని పలువురు రోగులు వాపోయారు. నిపుణుల వైద్య సలహాలు, సమగ్ర పరీక్షలు అందుతాయని భావించిన తమకు రక్తపోటు, షుగర్ వంటి సాధారణ పరీక్షలకే పరిమితం చేశారని, మెగా అన్న పదానికి అర్థం లేకుండా పోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సేవా కార్యక్రమాలంటే ఫ్లెక్సీలు, ఫోటోలు, ప్రచారాలకే పరిమితం కాకుండా ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా ఉండాలని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. సరైన ప్రణాళిక లేకుండా నిర్వహించే ఇ లాంటి శిబిరాల వల్ల భవిష్యత్తులో సేవా సంస్థలపై ప్రజల నమ్మకం సడలిపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా నిర్వాహకులు ఆడంబరాలకు దూరంగా ఉండి ప్రజల అవసరాలను గుర్తించి నిజమైన సేవ అందించాలని కోరుతున్నారు.

## అమ్మల దయతో అందరూ బాగుండాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** సమ్మక్క సారలమ్మ దయతో అందరూ బాగుండాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో జరుగుతున్న సమ్మక్కసారక్క జాతరకు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలిచే సమ్మక్క సారలమ్మలు చల్లాగా చూడాలని ఆకాంక్షించారు. అనంతరం జాతరలో జరుగుతున్న కోలాట కార్యక్రమాలతోపాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, గ్రామ సర్పంచ్ నాతాల వెంకట్‌రెడ్డి, దేవాలయ కమిటి చైర్మన్ బండి మధుసూదన్‌తో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## నేడు సిఎం కప్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు నేడు ఉన్నాయని ప్రారంభం కానున్నాయని ఎంపీడీవో సిజి మున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆసక్తిగల యువతి యువకులు కబడ్డీ,ఖో..ఖో,వాలీబాల్, అథ్లెటిక్స్,గేమ్స్‌లలో పాల్గొన డానికి ఉదయం 9గంటలకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకో వాలని కోరారు.

## జాతిపిత ఆశయాలు సాధించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జాతిపిత మహాత్మగాంధీ ఆశయాలను సాధించేందుకు యువత కృషి చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు బడుగుల లింగయ్యయా దవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థలు పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరిం చుకోని శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లేయుల నిరంకుశ పాలన నుంచి అ ఖండ భారతావనిని విముక్తి కల్పించిన గొప్ప స్వా తంత్ర్య సమరయోధుడు గాంధీ అని కొనియాడారు.

## అర్హతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/మర్రిగూడ :** గ్రామాలలో పీఎంపీ,ఆర్ఎం పీలు అర్హతకు మించి వైద్యం చేస్తున్నారన్న సమాచా రంతో శుక్రవారం మర్రిగూడ ప్రభుత్వ వైద్యాధికారిణి శాలిని ప్రైవేటు క్లినికులను,రక్త నమూనా ల్యాబ్ సెంట ర్లను,మెడికల్ షాపులను,ఆకస్మిక తనిఖీ చేశారు.వైద్య సేవలకు వచ్చిన రోగులకు మోతాదు మించి అధిక డోస్,స్టెరాయిడ్,ఆంటీ బయోటిక్ ఇంజక్షన్లు టాబ్లెట్లు మందులు ఇస్తున్నారని వైద్యం వికటించి రోగాల బారిన పడుతున్నారన సమాచారం ఉన్నందున గ్రామీణ వైద్యులపై, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లపై,అగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరించారు,ఈమె వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

## అంధకారంలో ఉండొద్దు

**ప్రజాపక్షం/మోతె :** ఆచారాల పేరుతో ఎవరూ అంధ కారంలో జీవించవద్దని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని హుస్సేనాబాద్, కొత్తగూడెం, సిరికొండ, కస్తూరిభా గాంధీ పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని ఆయన మాట్లాడారు. రోజు రోజుకు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందు తున్న తరుణంలో ఊరు చివరలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలను చూసి భయభ్రాంతులకు గురౌతున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి వాలెంటీర్లు గుద్దేటి వెంకన్న, పల్లెల లక్ష్మ ణ్, కృష్ణవేణి, నాగేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఫిబ్రవరి 11న జరిగే నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం తన సతీమణి నల్లగొండ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిచే 32వ డివిజన్ కార్పొరే టర్ అభ్యర్థిగా నామినేషన్ వేయించారు.ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలి పారు.నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో కేంద్ర,రాష్ట్రాల నుంచి అత్యధిక నిధులు వస్తాయన్నారు.దీంతో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ఇప్ప టికే పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి,బండా వెంకటే శ్వర్ రెడ్డి,పోరెడ్డి నరసింహారెడ్డి,భోదనం సుధాకర్ రెడ్డి,శేఖర్,సైదులు గౌడ్,అలుగుబెల్లి కిరణ్ రెడ్డి,బండ అంజిరెడ్డి,వంగాల సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అందరికి అందుబా టులో ఉంటూ విలువలతో కూడిన నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే లభిస్తుందని కేవి న్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మలిగిరెడ్డి భీమార్జునరెడ్డి అన్నారు. 2026/2027 విద్యా సంవ త్సరంలో తమ తమ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల, మిర్యాలగూడలోని ఇంటర్మీడియట్ కళా శాలలను సందర్శించి ఆయన మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యే భవిష్యత్తుకు పునాది అని, ఆ పునాదిని బలంగా నిర్మించేది ప్రభుత్వ డిగ్రీ కళా శాలలేనని అన్నారు. ఇటీవల పీఎం ఉషా వారి రూ.5కోట్లతో కళాశాలకు నూతన భవనం, కంప్యూ టర్లు, అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలు సమకూరా యని, నాణ్యమైన విద్య, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్య కోసం ప్రత్యేక తరగతుల నిర్వహణ, పోటీ పరీక్షలకు శిక్షణ, వ్యక్తిత్వ వికాస తరగతులు మొదలైనవన్నితమ డిగ్రీ కళాశాల ప్రత్యేకతలన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్, నాగరాజు, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ మరణంపై మౌనం వీడాలి



**ప్రజాపక్షం/మునగాల:** ఉత్తమ్ దంపతులు మాటలు కట్టిపెట్టి, దళిత బిడ్డ రాజేష్ మరణంపై వారు మౌనం వీడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. దళిత యువకుడు కర్ల రాజేష్ మృతిపై జనవరి 24న చలో కోదాడలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యయాదవ్ భారీ బహిరంగ సభ నిర్వహించి కర్ల రాజేష్ మృతిపై వాస్తవాలను బయటపెట్టి బహిరం గంగా విసిరిన సవాలుకు, మునగాల మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సభలో ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉత్తమ్ దంపతులు తమ పార్టీలోని బలహీన వర్గాలకు చెందిన దళిత కార్యకర్తలను అడ్డంపెట్టుకుని కర్ల రాజేష్ మృతికి మల్లయ్యయాదవ్ కారణమని దుష్ప్ర చారానికి దిగుతూ రాజకీయంగా లబ్ధిపోందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావే శంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, మండల ఉపాధ్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి, మాజీ జడ్పి టిసి కోలా ఉపేందర్, ఎల్ నాగబాబు, గడ్డం లింగయ్య, కాపర్తి మణికంఠ పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిగా మౌనిక

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సి పాలిటి 46వ వార్డు అభ్యర్థిగా దేశం కోసం ప్రాణాల ర్పించిన గోపయ్య చారి కుమార్తె పోలోజు మౌనిక శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అవి ప్రజలకందేలా చేస్తానన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆదేశాలతో 46వ వార్డు నుండి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటి అభి వృద్ధి బిజెపితోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## సామూహిక హత్య నేరం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కుక్కలు, కోతుల సామూహిక హత్య చేస్తే ఐసిసి సెక్షన్ 428/429 ప్రకారం చట్టరిత్యా నేరమని మండల పశువైద్యా ధికారి ఏ వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో వీధి కుక్కలు, కోతలకు కుటుంబ నియంత్రణ, కరిచిన తరువాత తీసుకోవల్సిన జాగ్రత్తలు, వాక్సినేషన్ వంటి విషయాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. వీధి కుక్కల, కోతుల బెడ దకు నివారణకు కుటుంబ నియంత్రణే పరి ష్కారం అన్నారు. సర్పంచ్ వగ్గు రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.





## నల్లగొండ మేయర్ పీఠం బిఆర్ఎస్‌దే

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని 48 వ డివిజన్ నుంచి బిఆర్ ఎస్ అభ్యర్థిగా చకిలం వసంత అనిల్ కుమార్ శుక్రవారం నామినే షన్ ధాఖలు చేశారు. ఈ సందర్భంగా చాడ కిషన్ రెడ్డి ప్రసంగిస్తు నల్లగొం డ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ వసంత పేరు ఖరారు అయింధని ఉద్యమ నేపథ్యం రాజకీయ అను భవంతో వసంతకు అవకాశం అధిష్ఠానం ఇచింధని తెలిపారు.48వ డివిజన్ నుంచి వసంతను అత్యధిక మెజారిటీథో గెలిపించి మేయర్‌గా చేసుకునే బాధ్యత డివిజన్ ప్రజలకు ఉందని కోరారు. అధేవిధంగా పట్టణ ప్రజలు అన్నీ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్య ర్థులను అత్యధికంగా గెలిపించి సుపరిపాలనకు బాటలు వేసుకోవా లని సూచించారు.

## ఓటుహక్కు సద్వినియోగం చేసుకున్న కోదాడ న్యాయవాదులు



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న బార్ కౌన్సిల్ సభ్యుల ఎంపికకు నిర్వహిస్తున్న ఎన్నికలు శుక్రవారం కోదాడ కోర్టు ఆవరణలో 69 బూత్‌లో జరిగాయి. ఈ మేరకు కోదాడ బార్ అసోసియేషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 23 మందిని ఎన్నుకోవాల్సి ఉండగా 203 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. కోదాడ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో స్థానిక న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. పోలింగ్ అధికారులు చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు సాదు శరత్ బాబు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, పోలింగ్ అధికారులుగా తమ బాధ్య తలు నిర్వహించారు. కాగా ఎన్నికల నిర్వహణ ప్రక్రీయను తొలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, సూపరిండెంట్ మోసి న్అలీ పరిశీలించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ న్యాయవాదులు ఎస్ఆర్‌కె మూర్తి, సుధాకర్ రెడ్డి, వెంకట్రావ్, దేవబత్తిని నాగార్జున, యశ్వంత్, రంగారావు, గంధం కోదండపాణి, పెదబాబు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు పాటుపడాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించి మాట్లాడారు. దేవరశెట్టి నాగరాజు, సోమా ప్రవీణ్ కుమార్, మిర్యాల సుధాకర్, కుంచమర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** గాంధీ వర్ధంతి సంద ర్భంగా పట్టణంలోని వాసవి భవన్,గ్రందాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య సంగం మండల అధ్యక్షుడు బిళ్ళ కంటి శ్రీకాంత్,పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ ,మండల గౌరవ అధ్యక్షుడు ఇదుకుల్ల బిక్ష మయ్య,పట్టణ కోశాధికారి బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మట్టి రాళ్ల తొలగింపు చర్యలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రోడ్డు పక్కన పేరుకుపోయిన మట్టి రాళ్లను తొలగించే పనులను గ్రామ సర్పంచ్ చెన్న గాని సాంబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. గ్రామంలో ప్రధాన రహదారి వెంట మట్టి రాళ్లు పేరుకు పోవడంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా వాటిని గమనించిన సర్పంచ్ తక్షణమే స్పందించి కూలీల సహాయంతో శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత రహదారి భద్రతకు గ్రామ పంచాయతీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల సమయంలో పేరుకుపోయిన మట్టిని తొలగించడం వల్ల రవాణ సౌకర్యంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నిక



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల బార్ కౌన్సిల్ కార్యవర్గ నియామకానికి శుక్రవారం జరిగిన పోలింగ్ హుజూర్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి అంబటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్‌లో 85 మంది పురుషులు, 7 మంది మహిళ న్యాయవాదులు మొత్తం 92 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ పర్యవేక్షకులుగా నియమించబడిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్, కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్ల పర్యవేక్షణలో జరిగిన ఈ పోలింగ్ ప్రక్రియకు తమకు పూర్తిగా సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై కుట్రపూరితంగా నెట్టవేసే అక్రమ ఫోన్ ట్యాపింక్ కేసును ఎత్తివేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సిట్ విచారణ పేరుతో కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో సిఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలుగా ఫోన్ ట్యాపింగ్ పేరుతో హరీష్‌రావు, కెటిఆర్, సంతోష్‌లతో పాటు కెసిఆర్‌ను వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అధికారం రావడానికి ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములు గౌడ్, మట్టిపెల్లి శ్రీశైలం, దొంగరి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మనోజ్, రమేష్, కర్నాకర్, మల్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ క్యాంపుతో రోగులు తగ్గుముఖం



**ప్రజాపక్షం/మోతె :** మెడికల్ క్యాంపుతో రోగులకు చికిత్స అందిస్తున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని, డాక్టర్ బిందు తెలిపారు. గడిచిన మూడు రోజులు మండలంలోని సిరికొండ గ్రామంలో సుమారు 82 మంది కలుషితమైన నీటిని త్రాగడం వలన డయేరియా బారిన పడ్డారని వారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారన్నారు. గ్రామంలో త్రాగునీటి పైపులైన్ల లికేజీల ద్వారా నీటి కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున సుమారు తొమ్మిది చోట్ల గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు. మెడికల్ క్యాంపును జిల్లా అంటువ్యాధుల నిర్మూలన అధికారి డాక్టర్ సతీష్ సందర్శించి పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఈనెల 28న 11 మంది అనారోగ్యానికి గురికాగా తరువాత రోజు నుండి రోగులు పెరగడంతో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు పెట్టి వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర వెంకటేష్, గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, వైద్య సిబ్బంది పద్మ, రవి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని ప్రభుత్వ నిర్మాణాలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** పది మందికి ఉపయోగపడే ఏ నిర్మాణాలను అయినా పది కాలాలు ఉండాలని నిర్మాణాలు చేపడుతారు. రాజుల సొమ్ము రాళ్ళ పాలు అంటారు. రాళ్ళ నిర్మాణాలు అయినా ఏండ్ల కింద కట్టినవి ఇంకా ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. కానీ ఇక్కడ యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్తు భవనం పక్కనే ఉన్న స్త్రీశక్తి ఉపాధి హామీ భవనం నిర్మాణం అయిన పన్నెండు, పదమూడు సంవత్సరాలకే ఇలా స్లాబ్ పెచ్చులు ఊడుతుంది. ఎంత నాణ్యంగా కడితే కానీ ఇలాంటి నిర్మాణాలు నిర్మించబడవు. ఈ స్త్రీశక్తి ఉపాధి హామీ భవనహాలులో కూర్చోవడానికి, ప్రజలు సమావేశాలు నిర్వహించడానికి అధికారులే భయపడుతున్నారు. ఎప్పుడు ఎవరి తలలపై పెచ్చులు ఊడి పడి గాయాలవుతాయో, ఎవరి ప్రాణాలకు ఏమి ప్రమాదం వస్తుందో అనే భయాందోళనలో వారంతా గడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నాణ్యత లేని స్లాబ్‌కు మరమ్మతులు చేయాలని, దీనిని దృష్టిలో ఉంచుకొని అయినా ఇకముందు నిర్మించే నిర్మాణాలను కాస్త నాణ్యంగా కడితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికే క్రీడా పోటీలు




**ప్రజాపక్షం/బీబీనగర్ :** విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్పు క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక క్రీడా రంగాల్లో ప్రతిభను కనబరచాలని గెలుపు ఓటములు సహజమేనని క్రమశిక్షణతో చదివి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి పాఠశాల కబడ్డీ టీమ్‌కు బనీళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి, ఏవో సురేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ప్రేమ జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజలే నాకు దేవుళ్ళు..



**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి :** సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజలే నాకు దేవుళ్ళు అని వారి ఆశీర్వాదంతోనే గెలిచి పోచంపల్లి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మళ్లీ మళ్లీ మున్సిపల్ చైర్మన్గా దీవించి అధిక మెజారిటీతో పాటు తన వార్డు కౌన్సిలర్లు అందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన భారీ అభిమానులు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాదంతో గతంలో రెండు పర్యాయాలు సర్పంచిగా గెలిచి పోచంపల్లి పట్టణాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రపంచ పటంలో ప్రఖ్యాతిగాంచిన సిల్క్ చీరల కేంద్రంగా మారటంలో తన వంతుగా కృషి చేశానని తెలిపారు. డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు అంబరీష్ రెడ్డి, బాల్‌రెడ్డి, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మార్కండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ డాక్టర్ సీత సత్యనారాయణ, మన్నె వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇటీవల నూతనంగా రాష్ట్ర కురుమ సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన క్యామ మల్లేష్‌కు జనగామ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా శుక్రవారం జనగామలో టిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వెళుతున్న సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ రమేష్ ఆధ్వర్యంలో క్యామ మల్లేష్‌కు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగ అశోక్, బోధ శ్రీశైలం, దబికా రాజేశ్వర్ పాల్గొన్నారు.



## మీడియా సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/యాదాద్రి :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సీ)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** జిల్లా వ్యవసాయ అధికారి పి.వెంకట రమణ రెడ్డి మండలంలోని కంచనపల్లిలో గల కిసాన్ అగ్రిమాల్, అడ్డగూడూర్‌లోని ధనలక్ష్మి, ఆర్ఎస్ఎస్ ఫామ్ హబ్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు చౌల్లరామారం అగ్రి రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాప్స్‌లను సందర్శించి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులో ప్రదర్శించాలని అలాగే ఎరువులు అమ్మగానే ఆన్లైన్‌లో బిల్లింగ్ చేసి స్టాక్ రెజిస్టర్స్ అప్డేట్ చేయాలనీ డీలర్స్‌కి సూచించారు. అలాగే యూరియా కొరత ఏమియు లేదు అని రైతులు కూడా ఒకేసారి మొత్తంలో ఎరువులు కొనుగోలు చేయొద్దు అని ఏ దఫాకి కావలసిన ఎరువులను అప్పుడే తీసుకో వాలని సూచించారు. ఆయతోపాటు ఏఓ పాండురంగాచారి ఉన్నారు.

## కుష్టు వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కుష్టు వ్యాధిని సమూలంగా అరికట్టి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని పోచంపల్లి మండల వైద్యాధికారిణి డా.శ్రీవాణి అన్నారు. పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతిన నేషనల్ లెప్రసి డే సందర్భంగా 15 రోజులపాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి అవగాహన ప్రచారం నిర్వహించబడుతుందనీ తెలిపారు. పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూదాన్ పోచంపల్లి సూపర్వైజర్ వరలక్ష్మి లక్ష్మణ్ బాబు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉచిత స్టడీ మెటీరియల్

**ప్రజాపక్షం/రామన్నపేట** : విశ్రాంత ఉపాధ్యాయులు కీర్తి శేషులు అనుముల అంతయ్య స్మారకార్థం వారి కుమారుడు అనుముల శ్రీనివాస్ విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్లంకి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకులం ఉచిత స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నకరేకంటి సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమిరెడ్డి, వెంకటేశం, సువర్ణ, మాధవి, విద్యాకమిటీ ఛైర్మన్ సులోచన, మాజీ ఎంపిటిసి ఎర్రోల్ల సుక్కమ్మ పాల్గొన్నారు.

## శంకర్ గుట్ట బ్రహ్మోత్సవ ఆహ్వానం



**ప్రజాపక్షం/రామన్నపేట** : శ్రీ ఇంద్రపాల శంకర్ స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వానం గోడ పత్రికను ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి రోజున రాత్రి 11.40 నిముషాలకు కళ్యాణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్‌లు వరికుప్పల స్వామి, దేవస్థానం ఉత్సవ కమిటీ అధ్యక్షులు సింగణబోయిన పాండరి యాదవ్, కమిటీ సభ్యులు, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, మందడి విద్యాసాగర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రేపాక సత్తయ్య, రవ్వ నరసింహ, సింగన బోయిన జంగయ్య, శ్రీశైలం, సత్యనారాయణ, దాసు, వీర్లపల్లి మల్లయ్య, రాజన్నగారి రమేష్, తవుటం శంకరయ్య పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరికలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల పోరులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా సూర్యాపేట పట్టణంలోని 36వ వార్డులో బిఆర్ఎస్‌కు చెందిన కీలక నేత ఎల్గూరి రామ్మూర్తి గౌడ్ తన అనుచరులతో కలిసి ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం బిజెపి తరపున 36వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రామ్మూర్తిగౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. సంకినేని నాయకత్వంలో పట్టణ అభివృద్ధి కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రంగరాజు రుక్మారావు, యార్లగడ్డ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# విత్తన చట్టం బడా వ్యాపారులకు చుట్టం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విత్తన చట్టం బడా వ్యాపారులకు చుట్టంగా మారిందని సత్వరమే ఆ చట్టాన్ని రద్దు చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన శుక్రవారం అశోక్‌నగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు జరపాలని పిలుపునిచ్చారు. పాలకుల విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి పెట్టిన పెట్టుబడులు సైతం ఎల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాదన్ కమీషన్ సిఫారసులకు అనుగుణంగా కనీస మద్దతు ధర చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని పాలకులకు విన్నవించుకున్నా ఫలితం శూన్యమన్నారు. సమావేశంలో హంసరెడ్డి, వల్లపు ఉపేందర్‌రెడ్డి, కుసుమ బాబురావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే ఉద్యోగానికి రాజీనామా- నూకల కవిత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు కాంగ్రెస్ నాయకురాలు నూకల కవత తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భర్త నూకల వేణుగోపాల్‌రెడ్డితో పాటు కలిసి శుక్రవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి తన భర్త కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు ఎనలేని సేవలు అందించారని చెప్పారు. తన కష్టానికి తగిన ప్రతిఫలం గుర్తింపు తేవాలని భర్త కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 17వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు



నామినేషన్ వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను అన్ని వార్డుల్లో గెలిపించడమే తమ ముందున్న కర్తవ్యమన్నారు. తమను అభిమానిస్తున్న ప్రజలు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. రోజు వారిగా విద్యార్థులు ఆర్టీసి బస్సులో పాఠశాలకు వెళ్ళి తిరిగి వస్తూ ఉంటారు. మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి బస్సులను మేడారంకు సర్వీసులు నడుపుతుండడంతో బండకొత్తపల్లి గ్రామానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు మోడల్ పాఠశాలకు వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు రోజువారిగా ప్రైవేట్ వాహనాల ద్వారా డబ్బులు వెచ్చించి పాఠశాలలకు వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బండకొత్తపల్లి గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ తన సొంత ఖర్చులతో పాఠశాలకు ఆటోను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. మేడారం జాతర ముగింసే వరకు పాఠశాలకు ఆటోను ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సొంత ఖర్చులతో పాఠశాలకు గ్రామం నుండి ఆటోను ఏర్పాటు చేసిన సర్పంచ్ ఉపేందర్‌ను గ్రామస్థులు కొనియాడారు.



# ప్రజల ఆదరణ చూస్తుంటే బిజెపి గెలుపు ఖాయం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : బిజెపి ప్రజాదరణతో ప్రస్తుత మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు ఖాయం అనిపిస్తుందని భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్ చెప్పారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం పార్టీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణంలో బిజెపికి లభిస్తున్న ప్రజాదరణ అద్భుతమని కొనియాడారు. అభ్యర్థులు, కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో కష్టపడి పనిచేసి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే మాజీ అధ్యక్షులు బోనగిరి శ్యాంసుందర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పట్టణంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు మోటకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు ఆధ్వర్యంలో మహత్మగాంది చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు జీవిలికపల్లి



రాములు, ఆటో యూనియన్ అధ్యక్షులు నరసింహులు, పాల సంఘం చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే అధ్యాయనం

**ప్రజాపక్షం/డిండి;** విద్యార్థి దశ నుండే నైపుణ్యాధారిక అధ్యాయనం జరగాలని జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీత ఎడ్యుకేషనల్ అనలిస్ట్ ముద్దాడ బాలరాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పిఎం శ్రీమోడల్ స్కూల్‌లో శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థుల కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ మోరల్ వాల్యూస్‌పై అవెర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీత ఎడ్యుకేషనల్ అనలిస్ట్ ముద్దాడ బాలరాజు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో ఉల్లాసం ఉత్సాహం, నైపుణ్యాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

## ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లయన్స్‌క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఎంతోమంది గొప్ప నాయకులుగా, అధికారులుగా ప్రయోజకులయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ, లయన్స్‌క్లబ్ సభ్యులు గుండా లక్ష్మయ్య, అనంతరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు, కొండపల్లి లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ పదవి బిసిలకు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జి.మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఏ పార్టీ అయితే బీసీలకు ఛైర్మన్ పదవి కల్పిస్తే ఆ పార్టీని బీసీ సామాజిక వర్గాలు గెలిపించుకుంటాయన్నారు. ఆయన వెంట నాగేందర్, వేణు, కృష్ణ, రాజు, యాదగిరి, శేఖర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అర్వపల్లి** : పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, పుస్తకాలు బతుకుదెరువునిస్తాయని తిమ్మాపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్, ఉద్యమ కమిటి సభ్యులు పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం గ్రంథాలయం వ్యవస్థాపకులు శీల అవిలేను అన్నారు. శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్‌లో జరిగిన తెలుగు భాషా ఉపాధ్యాయుల సమావేశంలో ఫిబ్రవరి 1వ తారీఖు హైదరాబాద్ నుండి అమరావతి వరకు జరిగే మరో గ్రంథాలయ ఉద్యమ బస్సుయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, సుధాకర్, సుధాకర్ రెడ్డి, ప్రేమయ్య, దుర్గప్రసాద్, యాదగిరి పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ప్రారంభం



**ప్రజాపక్షం/రామన్నపేట** : ప్రభుత్వపాఠశాలలో ధాత రవ్వ నర్సింహా సహకారంతో సుమారు రూ.84,500 లతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఇంద్రపాలనగరం గ్రామసర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబర్‌లు వరికుప్పల స్వామి, ప్రధానోపాధ్యాయులు, సింగణబోయిన గణేష్ యాదవ్, సింగణబోయిన శ్రీశైలం, మందడి శ్రీధర్ రెడ్డి, రాజన్నగారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి**; మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నగర్‌లో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత తృతీయ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయంలో సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, తహశీల్దార్ నరేందర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి అనుగ్రహం అందరు పొందాలని అన్నారు. ఆలయ వ్యవస్థాపకులు, నిర్మాణ దాతలు సల్వాది ధనిష్ఠ సుశీల దంపతులు సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, తహశీల్దార్ నరేందర్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, సల్వాది నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డు సభ్యులు గంట మల్లేష్, బిజిలి లింగం పాల్గొన్నారు.

## మట్టి రోడ్డుకు నిధులు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలంలోని గుజ్జ గ్రామం నుండి కోతులారం వరకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మట్టి రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ ఎర్ర కవిత సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే కీలక నిర్ణయం తీసుకున్నారు. అని వర్షాకాలంలో బురదమయం కావడంతో పాటు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికుల విజ్ఞప్తి మేరకు వెంటనే నిధులు కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లింగస్వామి, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీత్యాతండాలో పశువైద్య శిబిరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని సీత్యాతంఆడ గ్రామపంచాయతీ పరిధిలోని సక్రంనాయక్ తండాలో గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని తుంగపాడు పశువైద్యాధికారి చింతా జ్ఞానేశ్వర్‌ప్రసాద్ శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 80గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించి పలు రకాల వ్యాదులను గుర్తించి వాటికి సంబంధించిన మందునలు అందించారు. అదేవిధంగా 45 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనావత్ రవినాయక్, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, నాగేందర్, శ్రీకాంత్, శివారెడ్డి, నర్సయ్య, సందీప్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్పర్శ్ కుష్టు వ్యాధిపై అవగాహన



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివక్షను అంతం చేయడం ,గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమంను డాక్టర్ వి.నరేష్ నిర్వహించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై , వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, అరచేతుల్లో, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండటం, చేతివేళ్లు కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం లక్షణాలు ఉంటే స్థానిక ఆశా కార్యకర్తలను , ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, ఉప సర్పంచ్ ఎం సంజీవర, సిహెచ్‌ఓటి నర్సింహా, సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, వెంకటరమణ, నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో ముందుంటాం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : ప్రజాసేవలో ముందుంటామని కాంగ్రెస్ పార్టీ నుండి 44, 46 వార్డు అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేసిన మొరిశెట్టి నివేధిత లక్షాది అన్నారు. శుక్రవారం ఆమె మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్‌లు దాఖలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సూర్యాపేట నియోజక వర్గంలో దివంగత నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతామని చెప్పారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో తాము మొదటిసారిగా రాజకీయాల వైపు అడుగు వేశామన్నారు.



## సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/అర్వపల్లి** : సిఎం కప్ పోటీలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ బి శ్రీకాంత్, ఎంపిడిఓ పి ఝాన్సీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సిఎం కప్ క్రీడలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, ఎంపిఓ గోపి, గ్రామ సర్పంచులు బింగి కృష్ణమూర్తి, చిల్లంచర్ల విద్యాసాగర్, సిగ నజీర్, వార్డు సభ్యులు బొల్లం సైదులు, పిఈటిలు పాల్గొన్నారు.

## శాంతిని, అభివృద్ధిని కోరుకుంటారు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట పట్టణ ప్రజలు శాంతిని, అభివృద్ధిని కోరుకుంటారని గత పదేళ్ల కాలంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఓటేసి తిరిగి బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ దంపతులు అన్నారు. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 34వ వార్డు నుంచి గండూరి ప్రకాష్, 36వ వార్డు నుంచి గండూరి ప్రవల్లికలు తమ నామినేషన్ పత్రాలను సమర్పించి మాట్లాడారు. సూర్యాపేట మున్సిపాలిటి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపాలిటి అని 48 వార్డుల్లో బిఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు.





## భూభారతి రీసర్వే ఫైలెట్ గ్రామంగా జాజిరెడ్డిగూడెం

**ప్రజాపక్షం/అర్వపల్లి** : భూభారతి భూముల రీసర్వే ఫైలట్ గ్రామంగా మండల కేంద్రమైన జాజిరెడ్డిగూడెం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే డిపార్టుమెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 31న అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు భూముల రీసర్వేపై రైతులు, గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమీక్షలో తహశీల్దార్ భాషపాక శ్రీకాంత్, సర్వే ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఐఓ బి ప్రకాష్, మండల సర్వేయర్ వెంకటేష్, గిర్ధావర్ పాటి వెంట్ రెడ్డి పాల్గొన్నారు.

## అహింస,సత్యంను పాటించినప్పుడే గాంధీజీకి నిజమైన నివాళి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఎంజియూ వైస్ ఛాన్సలర్ ప్రొఫసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ మహత్తర జీవితం, ఆదర్శాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫసర్ అల్వాల రవి,ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి,ఇన్ఫాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫసర్ ఆకుల రవి,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.





## ఘనంగా సమ్మక్క సారక్క జాతర

**ప్రజాపక్షం/మునగాల:** చిలుకూరు మండల పరిధిలోని మాదవగూడెం గ్రామంలోని కాలువ కట్టపై వెలసిన శ్రీసమ్మక్క, సారక్క జాతరను ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని ముకుందాపురం గ్రామస్తులు నూకమళ్ల రామకృష్ణ మిత్ర బృందం వారు జాతరలో పాల్గొని సమక్క సారక్కలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జంతుబలిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, యంఎస్ విద్యాసంస్థల సిఈవో యస్‌యస్‌రావు, జి.లక్ష్మయ్య, బ్రహ్మం, లింగయ్య, తుమ్మల నాగయ్య, సరికొండ నాగరాజు, రాంబాబు, వెంకటరెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

## యాప్ ద్వారా రైతులు యూరియా

**ప్రజాపక్షం/చివ్వెంల** : రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు యాప్‌పై అవగాహన కల్పించారు. జిల్లాలో తేది.28.01.2026 నుండి రైతులకు యూరియా అమ్మకాలు ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే సరఫరా జరుగుతుందని చెప్పారు. ఈ విధానాన్ని గురించి విస్తరణ అధికారులు రైతు వేదికలలో, గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి సన్మానం



**ప్రజాపక్షం/మునగాల:** రాష్ట్రస్థాయిలో ఎఫ్‌ఎల్‌ఎస్ ప్రొగ్రాంలో ఉత్తమ విద్యాధికారిగా రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన పిడతల వెంకటేశ్వర్లును శుక్రవారం సాయిగాయత్రి పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ మండల విద్యాధికారి మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకుని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను చేసిన కృషికి ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉందన్నారు. పాఠశాల చైర్‌పర్సన్ ఉషారాణి, ఎవో ఆర్.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అజంబాబా, ఎర్ర అంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సమరానికి శ్రేణులు సిద్ధం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వచ్చే నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్ధలు పిలుపునిచ్చారు. పట్టణంలోని 25, 39వార్డుల్లో పార్టీ కార్యాలయాలను వారు ప్రారంభించి మాట్లాడారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. పార్టీ శ్రేణులతో సమన్వయం ఏర్పరుచుకోని ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని దిశానిర్ధేశం చేశారు. కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునచారి, నారాయణరెడ్డి, వీరకోటిరెడ్డి, బాలాజీనాయక్, రాములుగౌడ్, శ్రీను, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధికి సాంకేతిక ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండలం జలాల్‌పురంలోని స్వామి రామానంద తీర్థ శిక్షణ సంస్థలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ కౌశల్ యోజన సహకారంతో తెలంగాణా/ ఆంధ్ర ప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతీ, యువకులకు 3నెలల ఉచిత సాంకేతిక శిక్షణకై దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. హాస్టల్, భోజన వసతితో పాటు ఉద్యోగం కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. స్వల్పకాలిక శిక్షణకై ఇంటర్ అర్హతతో డేటా ఎంట్రీ డిజిటల్ మిత్ర, బీకాం అర్హతతో అకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీ కోర్సులలో ఉచిత సాంకేతిక శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ కిషోర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫోటోలు, ఇన్ కమ్ సర్టిఫికెట్‌లతో ఫిబ్రవరి 4న ఉదయం 10 గంటలకు నేరుగా శిక్షణ సంస్థలో హాజరు కావాలని తెలిపారు. మరింత సమాచారం కోసం పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్లకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 సంప్రదించగలరు.

# ఘన సన్మానం



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నూతనంగా గెలిచినటువంటి బంజారా సర్పంచ్‌లకు, పోటీ చేసిన అభ్యర్థులకు, ఉప సర్పంచ్‌లకు కమిటీ తరఫున ఘన సన్మానం చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. ఫిబ్రవరి 15 జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండలంలోని బంజారా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఆథరైజేషన్ ఫామ్ అందజేత



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** బిఆర్ఎస్ అభ్యర్థులకు నల్లగొండ నియోజకవర్గ బీఫాంలు అందజేసే ఆథరైజేషన్ లెటర్ ఫాం ఏ ను శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి,నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిలు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్ కి అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీరా పంకజ్ యాదవ్,మాలేశరణ్య రెడ్డి,రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,బొమ్మరబోయి న నాగార్జునతదితరులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/రామన్నపేట** : పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యం లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ పాల్గొన్నారు.

# నల్లగొండలో యునిమని సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : యునిమని గోల్డెన్ విదేశీ కరెన్సి మార్పిడి,విమాన ప్రయాణ టికెట్ల సర్విస్,టూర్ ప్యాకేజీలు సర్వీసులు అందించడం జరుగుతుందని విజ్ గ్రూప్ వారి యునిమని పైనన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ విజ్ గ్రూప్ ఫౌండర్ అమీర్ నగామి తెలిపారు.శుక్రవారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో విజ్ గ్రూప్ వారి యునిమని పైనన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నూతన బ్రాంచు విజ్ గ్రూప్ ఫౌండర్ అమీర్ నగామి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యునిమని సేవలు దేశ వ్యాప్తంగా అందిస్తున్నామని, తెలంగాణలో 30వ బ్రాంచ్ గా నల్లగొండలో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. అనంతరం పట్టణంలోని బోయావాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుక్స్,బ్యాగులతో పాటు డిజిటల్ పాఠాలు వినేందుకు అవసరమైన ఎల్ఈడి టివిని అందజేశారు.ఈ కార్యక్రమంలో యునిమని డైరెక్టర్,సీఈఓ ఆర్.క్రిష్ణన్,జోనల్ మేనేజర్ శ్రీనివాస్,రిజనల్ మేనేజర్ శ్రీపతిరాజు,బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్, సిబ్బంది,హెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) జిల్లా చైర్మన్‌గా మల్లేష్ గౌడ్




**ప్రజాపక్షం/మోటకొండూరు** : నిర్మాణ రంగంలో విశేష సేవలందిస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) యాదాద్రి జిల్లా సెంటర్ చైర్మన్‌గా సూదగాని మల్లేష్ గౌడ్ వరుసగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాదాద్రి లో జరిగిన వార్షిక సాధారణ మహాసభ ( ఎజిఎం )లో ఎలక్షన్ అబ్జర్వర్లు రామకృష్ణ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డిల పర్యవేక్షణలో ఈ ఎన్నిక ప్రక్రియ జరుగగా మల్లేష్ గౌడ్ నాయకత్వంపై నమ్మకంతో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి బాధ్యతలు అప్పగించిన సభ్యులకు, ఎన్నికల అధికారులకు మల్లేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. వార్షిక సమావేశానికి విచ్చేసిన సభ్యుల గౌరవార్థం చైర్మన్ మల్లేష్ గౌడ్ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వివెరా హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. రెండో సారి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) జిల్లా చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన సూదగాని మల్లేష్ గౌడ్‌కు బిల్డర్ సభ్యులు, మిత్రులు, చందేపల్లి గ్రామ పెద్దలు, యువకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని మహిళ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన వారు ఉన్నత చదువుల కోసం మంచి యూనివర్సిటీలలో సీట్లు పొందారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫసర్ కె శ్రీనివాస రాజు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల ప్రకారం,వచ్చే సంవత్సరానికి గాను విద్యార్థుల అడ్మిషన్స్ పెంచే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అడ్మిషన్ క్యాంపెయిన్ పోస్టర్ ను శుక్రవారం మహిళా డిగ్రీ కళాశాలలో శ్రీనివాసరాజు విడుదల చేసి మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటువంటి అన్ని మెరుగైన సౌకర్యాలు త్రాగునీటి వసతి,హాస్టల్ వసతి,పూర్తిగా కంప్యూటర్లతో అనుసంధానించబడిన గ్రంథాలయం, అధునాతనమైన ల్యాబ్లు, ఐసిటి సౌకర్యాలతో కూడిన క్లాస్ రూములు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ సుంకరి రాజారామ్,కో,కన్వీనర్ ప్రొఫసర్ అరవింద్,కళాశాల వైస్ ప్రిన్సిపల్ మంజుల, అధ్యాపకులు డాక్టర్ సాలయ్య,వైవి రామారావు డాక్టర్ వీరన్న,మల్లికార్జున్,డాక్టర్ సంధ్య,డాక్టర్ సరిత, మిస్కిన్ తరుణ్ణం,డాక్టర్ సమత,నరసింహ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు తథ్యం

**ప్రజాపక్షం/హాలియా:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.శుక్రవారం హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి తమ పార్టీలోకి వలసలు రావడం తీరును బట్టే మా పార్టీ ఎంత పటిష్టంగా ఉందో స్పష్టమవుతుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నుండి చిట్టిపోలు శ్రీనివాస్,కామిరెడ్డి ఎల్లారెడ్డి,మరి నాగమణిలను పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి,సాదం సంపత్ కుమార్,పొదిల్ల శ్రీనివాస్,పిడిగం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలంలోని గుజ్జవాని కుంట తండాలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గుగులోతు దూప్ సింగ్ నాయక్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని, రోజుకొక కొత్త ఆలోచనతో ముందు కెళ్తున్నాడు. అందులో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలోని జంగారెడ్డి కుంట తండాలో ప్రజలతో కలిసి పర్యటిస్తు, గ్రామంలో అవసరమయ్యే సీసీ రోడ్లు, మట్టి రోడ్లను గుర్తించామని, తండాలో అపరిశుభ్రంగా ఉన్న వీధులను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీరావత్ సునీత లింగ నాయక్, వార్డు సభ్యులు జగిని శంకర్ నాయక్ పాల్గొన్నారు.



# శ్రీ హరి హర త్రిశక్తి క్షేత్ర 12వ వార్షిక కుంభాభిషేక మహోత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలోనీ శ్రీ హరి హర త్రిశక్తి క్షేత్రం 12వ వార్షిక కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా 8వ రోజు శుక్రవారం త్రిశక్తి అమ్మవార్లకు 1008 సహస్ర కలశాలతో రామాలయం నుండి త్రిశక్తి దేవాలయం వరకు దే దివ్యమానంగా శోభయాత్ర అమ్మవార్లకు అంగరంగ వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన త్రిశక్తి దేవాలయ నిర్వాహకులు కమలాకర్ శర్మ, గోపాలకృష్ణ ,అనురాధ మనోహరి శ్రీనివాసులు, పండితులు దత్తాత్రేయ శర్మ, రాకేష్ శర్మ, లోకనాథ్ శర్మలకు శ్రీపాదశర్మ మరియు భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉప సర్పంచ్ మల్లమాధవి, చీకటిమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నర్సరీ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం నర్సరీ పనులను సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు,ఉప సర్పంచ్ బుషిపాక యాదయ్య,ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నర్సరీలో ప్రతి మొక్కను జాగ్రత్తగా చూడాలని నర్సరీలో విత్తనాలు మొలకెత్తి విధానం గురించి కూలీలకు అవగాహన కల్పించారు.ప్రతిమొక్కను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు.అదేవిధంగా గ్రామంలో పంచాయతీ రాజ్ నిధుల నుండి పల్లే దావకాన నిర్మించబోతున్నందున ఈదమ్మ దగ్గర స్థలాన్ని గుర్తించి జెసిబి తోటి స్థలంలోని, కంపచెట్లను తొలగించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ నగేష్, వార్డు సభ్యులు,గ్రామ గ్రామ పెద్దలు బుషిపాక శాంతి కుమార్,వట్టి కోటి శేఖర్,జగన్,శంకర్,పాల్గొన్నారు.

# భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



**ప్రజాపక్షం/నాంపల్లి:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దని,భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యను సరియైన ఆయుధంగా చేసుకొని ముందుకు వెళ్లాలని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు విద్యార్థులకు తెలియజేశారు.పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దాపురం శుక్రవారం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. సిఐ దూది రాజు, ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.దీనిలో భాగంగా విద్యార్థులకు సంబంధించిన ఎక్ససైజ్ మెటీరియల్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు,ఆంజనేయులు రఘునందన్,సుమలత, బాల లింగమ్మ,కోటేష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో తుర్కపల్లి ఎంపీవో వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసును ఇవ్వడం జరిగిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ మండల అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ పాల్గొన్నారు.



## గాలయ్యకు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అస్టెంట్ గాలయ్య ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.జమీరుద్దీన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి రవీందర్, మినుముల సందీప్, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ ఎండి అజార్, మహమ్మద్ రిజ్వాన్ పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/గుండాల**; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్ధానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ మండల స్ధాయి క్రీడా పోటీలను శుక్రవారం తహశీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ చంఢీరాణిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు, శారీరక ధారుఢ్యం ఏర్పాడుతుందని అన్నారు. పిడి నర్సిరెడ్డి, ఎంఈఓ అగ్గిరాములు, సర్పంచ్ అయిలయ్య, అమరేందర్, మహేష్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పలువురికి నివాళులు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి**: మండలంలోని జవ్వి గూడెం గూడం గ్రామా సర్పంచ్ చింత అనిల్ తల్లి చింత పద్మ అకాల మరణం చెందడంతో ఆమె పార్థివ దేహానీకి,కొండపాక గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మనబోయిన నరసింహా యాదవ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించగా వారి పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.చెరువు గట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,నార్కట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్,బ్రాహ్మణ వెల్లంలా సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,వార్డు మెంబర్ కూకుట్ల శ్రీకాంత్ లు ఉన్నారు.

## ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండలోని ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం అద్దె భవనం నుండి ఐబి వద్దనున్న గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం ప్రభుత్వ భవనంలోకి మార్చినట్లు జిల్లా ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి సంతోష్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఇక నుండి ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇక్కడి నుండే కార్యకలాపాలు నిర్వహించ నున్నట్లు ప్రొహిబేషన్ అండ్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.



## అపాయింట్మెంట్..పదవీ విరమణ రెండు ఇక్కడే



**ప్రజాపక్షం/నలగొండ(తిప్పర్తి)**: రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తూ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో తనదైన ప్రతిభ కనబరిచారని మండల తాసిల్దార్ రామకృష్ణ తెలిపారు.తిప్పర్తి మండల డిప్యూటీ తహసిల్దార్ గా పని చేస్తున్న ఎస్.కె అభేదా బేగం ఈనెల పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో తిప్పర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం మాట్లాడారు. తిప్పర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో 2005 సంవత్సరంలో అపాయింట్మెంట్ పొంది తిరిగి తిప్పర్తి నుంచి పదవీ విరమణ పొందడం విశేషమని అన్నారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ అబేదా బేగంకు మండల రెవెన్యూ శాఖ పక్షాన అధికారులు, సిబ్బంది, బంధువులు శాలువా,పూల మాలలు, మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రామకృష్ణ,ఆర్ఐ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## మహనీయుడు మహాత్మాగాంధీ



**ప్రజాపక్షం/తుంగతుర్తి** : భారతదేశ స్వాతంత్ర సమరంలో కీలకపాత్ర పోషించి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ వర్థంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ఈగ నాగన్న, పాలవరపు సంతోష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని చౌరస్తాలో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం కొండమల్లేపల్లి వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ , యువజన సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నీల లక్ష్మ య్య, దాచేపల్లి నరేందర్, కరుణాకర్, మారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/గరిడేపల్లి**: మండల కేంద్రమైన గరిడేపల్లిలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఎదుర్కోళ్లు కార్యక్రమాన్ని మహిళ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేదమంత్రాల మధ్య అర్చకులు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం కళ్యాణ వెంకటేశ్వర స్వామిని పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ పెండెం శ్రీనివాసగౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సిరెడ్డి పాల్గొన్నారు.



## పురపాలక సంఘం కార్యాలయం తనిఖీ

**ప్రజాపక్షం/దేవరకొండ;** పురపాలక సంఘం ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఎన్నికల పరిశీలకులు రమేష్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, దేవరకొండ పురపాలక సంఘం కార్యాలయంను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా నామినేషన్ ప్రక్రియ విధానంలో రిటర్నింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో ఆర్డిఓ రమణారెడ్డి, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

## 44వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా కల్నల్ సంతోష్ తల్లి పోటీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట మున్సిపాలిటి 44వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుడు కల్నల్ సంతోష్ తల్లి బిక్కుమళ్ళ మంజుల ఉపేందర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.



## తాటిచెట్టుపై నుండి కిందపడి గీతకార్మికుడి మృతి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : తాటిచెట్టుపై నుండి జారిపడి గీతకార్మికుడి మృతి చెందిన సంఘటన మండలంలోని పిల్లలమర్రి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... రామన్నగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గౌని జానయ్య (35) రోజువారీ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కిన ఆయన జారి కిందపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతడికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.





## శివదీక్ష మాలధారణ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మహాశివరాత్రి మహోత్సవంను పురస్కరించుకుని మండలంలోని కీతవారిగూడెం గ్రామస్తులు శ్రీపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం శివదీక్ష మాలదారణ స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ మహాశివరాత్రి మహోత్సవంను దేవాలయంలో సిద్ధం చేస్తూ భక్తులకు కావాల్సిన సౌకర్యాలు, అన్నదానం, కళ్యాణం ఏర్పాటును కనివిని రీతిలో నిర్వహించాలని సంకల్పించారు. దేవాలయ ప్రాంగణానికి రంగు రంగుల రంగవల్లులు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయడం జరుగుతుందని ప్రధాన అర్చకులు రాయప్రోలు శ్రీరామయ్యశర్త తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు బాల్దూరి అంజయ్య, గుండు సైదయ్య, రుద్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్ధులను గెలిపించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బండ నరేందర్ రెడ్డి, భువనగిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. భువనగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ 30 మంది అభ్యర్థులను ప్రకటించమాని, అలాగే బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం, సిపిఐ అభ్యర్థులతో కలిసి ముందుకు పోవడం జరుగుతుందని తెలిపారు. మిగతా వార్డులకు సంబంధించిన అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తాం అని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సీపీఎం, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ నామినేషన్ల గడువు



**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలకు చివరి రోజైన శుక్రవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్ధులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వివిధ పార్టీల అభ్యర్ధులు తమ మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీలుగా తరలివచ్చి నామినేషన్లు సమర్పించారు. గడువు ముగిసే సమయానికి నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు అభ్యర్ధులు పోటీ పడటంతో కార్యాలయ ఆవరణలో కోలాహలం నెలకొంది. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేయగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నేటితో నామినేషన్ల ప్రక్రీయ ముగిసింది.

## సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి, గెలిచిన టీమ్‌లకు బహుమతులు అందచేయటం జరిగింది. ఎంపిడిఓ ఆవుల రాములు, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎస్ఐ డి.నాగరాజు, ఎంపీఓ రావూఫ్ ఆలీ, ఎంఇఓ జ్యోతి, సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్, పిఈటీ మణి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

